నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
మంగళవారం 21 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 21, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

నిత్యం ప్రజల్లో ఉండే మనిషి లింగయ్య

నియోజకవర్గ అభివృద్ధి మీదనే నిరంతర తపన

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును 100శాతం పూర్తి చేస్తాం

ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలతో సాగు నీరు

కాళేశ్వరం జలాలతో రామన్నపేట కరువును తరిమికొడుతాం

కాయలున్న చెట్టుకే రాళ్ల దెబ్బలంటూ చిరుమర్తికి అభయం

నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

కాంగ్రెస్ అహంకారపు మాటలను ప్రజలు గమనిస్తున్నరు

30వ తేదీన ధర్మానికి, అధర్మానికి యుద్ధం : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

11లో..



నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్




నకిరేకల్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం, అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## చిరుమర్తికి బ్రహ్మాండమైన గెలుపునివ్వండి..

# నకిరేకల్ బాధ్యత నాది

'నకిరేకల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను బ్రహ్మాండంగా గెలిపించండి. నకిరేకల్‌కు ఏం కావాలో అవన్నీ చేసే బాధ్యత నాదే. లింగయ్య ఏనాడూ తన సొంత పనుల కోసం నా వద్దకు రాడు. ఎప్పుడు వచ్చినా ఏదో ఒక అభివృద్ధి పని ఫైల్ పట్టుకొని కనిపిస్తడు. ఆయన తపనంతా నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే. ఇలాంటి ఎమ్మెల్యే మీకు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ఈ సారి నకిరేకల్‌కు ఏదో ఒక లిఫ్ట్ కావాలని అడుగుతున్నడు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించి పంపండి. లిఫ్ట్ ఏంది ఏది కావాలన్నా అన్ని ఇచ్చే బాధ్యత నాది' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. నకిరేకల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు వంద శాతం పూర్తి చేస్తామని, ధర్మారెడ్డి కాల్వ, పిలాయిపల్లి కాల్వలను కూడా పూర్తి చేసి సాగునీళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం జలాలను లింక్ చేయడం వల్ల రామన్నపేట కరువుకు విముక్తి కల్పిస్తామని తెలిపారు. చిరుమర్తి లింగయ్య నకిరేకల్‌లో ఘన విజయం సాధించబోతున్నారని, ఈ సభకు హాజరైన జనమే ఇందుకు నిదర్శమని కేసీఆర్ చెప్పారు. పెద్ద ఎత్తున హాజరైన జనంతో నకిరేకల్ గులాబీ మయమైంది.

*– సూర్యాపేట, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)*

## శేఖరన్న మంచోడు..
## మరోసారి గెలిపించండి

బ్రహ్మాండమైన ఎమ్మెల్యే.. ఎక్కడా దొరుకరు


వలిగొండ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి.

భువనగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిండు

55ఏండ్లలో కాంగ్రెసోళ్లు ఏం చేసిండ్రు

తొమిదిన్నరేండ్లలోనే ఎన్నో పనులు చేసి చూపించాం

కాంగ్రెస్ నేతలారా.. విద్యుత్ తీగలు పట్టుకోండి..

24 గంటల కరెంట్ ఉందో లేదో తెలుస్తుంది..

వలిగొండ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

5,12 లో..

తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధికి నిదర్శనం యాదగిరిగుట్ట ఆలయం

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తాం

కొండపైకి ఆటోలను అనుమతిస్తాం..

కొత్త మండలాలుగా రఘునాథపురం, మాదాపురం

తుర్కపల్లిలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్.. దాతారుపల్లిలో టూరిజం హబ్

భిక్షమయ్యగౌడ్‌ను చట్టసభల్లోకి తీసుకెళ్తాం

యాదగిరిగుట్ట పట్టణ రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

మరోసారి ఆశీర్వదించండి.. ఆలేరు రుణం తీర్చుకుంటా : బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


గుట్ట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

## సునీతక్క గెలుపు ఖాయమైంది

రోడ్ షో విజయోత్సవ ర్యాలీని తలపిస్తున్నది


వలిగొండలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనం



యాదగిరిగుట్ట పట్టణంలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనం